www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ , అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
**సంప్రదించాల్సి నెంబర్**
9550100197,9490111460

ఆదివారం 05-07- 2026
సంపుటి: 2 సంచిక: 70
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com


2వ పేజీలో...

**ఇంధనంపైప్రజల ను భయపెట్టే యత్నాలు జరిగాయిఅయితే సమర్థంగా సవాళ్లనుఅధిగమంచగలిగాం రాజస్థాన్లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని మోడీ**

# యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం...

**జజయపుర04:** పశ్చిమాసియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయవంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోడీ అన్నారు. ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరిగాయి. రాజకీయాలు చేశారు. కానీ వారి కుట్రలు ఫలించలేదు. కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు తప్పదేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగలేదఅని అన్నారు. శనివారం రాజస్థాన్లోని బాలోత్రా జిల్లా పల్పద్రాలో దేశంలోని తొలి గ్రీన్ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ–పెట్రోకెమికల్ కాంప్లెక్సును మోడీ ప్రారంభించారు..


2వ పేజీలో...

## పబ్బతి అంజనేయ స్వామి ఆలయంలో సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు

**నాగర్ కర్నూలు04:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం నాగర్కర్నూల్ జిల్లా ఉరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 10 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఉరుకొండపేట గ్రామంలో కోలాహలం నెలకొంది.
రాజకీయ ప్రస్థానంలో జెడ్పీటీసీగా


2వ పేజీలో...

## శ్రీ సత్యసాయి సంజీవని సెంటర్ ఫర్ చైల్డ్ హార్ట్ కేర్ అండ్ రీసెర్చ్ ఈవెంట్ లో అతిథిగా పాల్గొన్న విజయ్ దేవరకొండ

**హైదరాబాద్04:** పేద పిల్లలకు ఉచితంగా గుండె శస్త్ర చికిత్సలు, వైద్య సహాయం అందిస్తూ గొప్ప సేవ చేస్తోంది శ్రీ సత్యసాయి సంజీవని హాస్పిటల్స్. ఈ ఆస్పత్రి విజయవంతంగా 500 సర్జరీలు, ఇంటర్వెన్షన్స్ పూర్తి చేసిన సందర్భంగా సిద్ధిపేట జిల్లాలోని కొండపాకలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, స్టార్ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ



# సిద్దిపేట కు రేవంత్ రెడ్డి గ్రహణం పట్టింది

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

2వ పేజీలో...

**సిద్దిపేట 04:** హరీష్ రావు మాట్లాడుతూ వచ్చేది మన ప్రభుత్వమే సిద్దిపేట అభివృద్ధి వంద కిలోమీటర్ల వేగం తో ప్రగతి పరుగులు పెట్టిస్తామీ అందరి తలరాత మారాలి అంటే కెసిఆర్ అనే గీత పెట్టుకోవాలి. అ గీత నే మీ భవిష్యత్ మారుస్తుందిసిద్దిపేట లో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు.రియల్ ఎస్టేట్ ఒక పెద్ద వ్యాపారం. రియల్ ఎస్టేట్ బాగుంటే దానికి అనుబంధంగా ఎన్నో రంగాలు బాగుంటాయిరియల్ ఎస్టేట్ రంగం బాగా నడిస్తే ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఆదాయం పెరుగుతుందని, అలాగే సిమెంట్, స్టీల్, టైల్స్, శానిటరీ, మార్బుల్స్ వంటి అనేక రంగాలకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. వందలాది వ్యాపారాలు సజావుగా సాగుతాయి.కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొత్తం వ్యవస్థ కుప్పకూలిపోయింది. మీరందరూ ఇంతకుముందు ఎంత ఉత్సాహంగా ఉండేవారు!కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని, దాని ప్రభావంతో చిన్న వ్యాపారాలు,టీ హోటళ్లు,

## మెట్రోపై మరోసారి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ లేఖ



**హైదరాబాద్ 04:** హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణపై ఇటీవల కేంద్ర మంత్రులను కలిసి చర్చించినా ఎలాంటి స్పందన రాకపోవడంతో దీనిపై స్పీడు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ జాప్యంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి మరో బహిరంగ లేఖ రాయాలని నిర్ణయించినట్లు తెలిసింది. మెట్రో రైలు ప్రాజెక్టుపై శుక్రవారం ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల వ్యయాల అంచనా కోసం ఎస్బీఐ క్యాప్స్కు అప్పగించాలని గత మీటింగ్లో నిర్ణయించారు దీనిపై ఎస్బీఐ క్యాప్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.




## స్పార్శ 2026 భేటీలో పాల్గొన్న కేటీఆర్

**హైదరాబాద్04:** ఫిల్మ్ నగర్లోని ఏఖీఅ కన్వెన్షన్లో జరిగిన 'స్పార్శ – 2026' వార్షిక సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాజ సేవకు అంకితమైన 'టచ్ ఏ లైఫ్' (ంనీబీఇష్ట జీ ఒతిటవ) థీమ్తో సాగుతున్న ఈ సంస్థ, మహిళల విద్య, స్కిల్ డెవలప్మెంట్ మరియు ఉపాధి అవకాశాల కల్పన ద్వారా వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఈ సందర్భంగా



## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు ఘన నివాళి

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్04:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుముఖ ప్రజ్ఞాశాలి ఆర్థిక వ్యవహారాల్లో అపార అనుభవం కలిగిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రజాసేవలు, రాజకీయ జీవితం, పరిపాలనా దక్షతను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. కొణిజేటి రోశయ్య నిరాడంబర జీవనశైలితో, నిజాయితీతో ప్రజలకు సేవలు అందించి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నిర్వహించిన ఆయన, ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమం, పరిపాలనలో పారదర్శకతకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. రాజకీయాల్లో విలువలు, క్రమశిక్షణ, నిబద్ధతకు ఆయన నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొని రోశయ్యకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో స్వామి

## కవిత టిఆర్ఎస్ పార్టీకి ఈసీ షాక్ పేరు మార్పు తప్పదా!

హైదరాబాద్ 04: తెలంగాణ కల్వకుంట్ల కవితకు ఈసీ ఊహించని షాక్ ఇచ్చింది ఆమె కొత్తగా ఏర్పాటు చేసిన పార్టీకి 'తెలంగాణ రక్షణ సేన'గా నామకరణం చేస్తూ రిజిస్ట్రేషన్ కోసం ఈసీకి దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పేరును మార్చుకోవావాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ కవితకు అధికారికంగా లేఖ రాసింది. 15 రోజుల్లోగా మూడు ప్రత్యామ్నాయ పేర్లను తమకు సమర్పించాలని, లేదంటే పార్టీ రిజిస్ట్రేషన్ దరఖాస్తును పూర్తిగా మూసివేస్తామని ఈసీ తెలిపనట్లు సమాచారం. టిఆర్ఎస్ పేరుపై బి ఆర్ఎస్ సహా కొన్ని పార్టీల నుంచి అభ్యంతరాలు రావడంతో ఈసీ కవితకు లేఖ రాసింది.




2వ పేజీలో...

## రాష్ట్రంలో వరల్డ్ క్లాస్ స్పోర్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ జెఎస్ డబ్ల్యు సంస్థ సహకారంతో ఏర్పాటు చేస్తాం

- క్రీడాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకచర్యలు చేపడుతున్నాం
- క్రీడాకారులను ప్రోత్సహించేందుకే 3శాతం రిజర్వేషన్
- ఎలైట్ ప్లేయర్స్ తో మంత్రి లోకేష్ విందు సమావేశం

**అమరావతి,03:** రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి వరల్డ్ క్లాస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు జెఎస్ డబ్ల్యు సంస్థ ముందుకు వచ్చిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. కామన్ వెల్త్, ఆసియా గేమ్స్ క్రీడల్లో పాల్గొనేందుకు ఎంపికైన ఎలైట్ ప్లేయర్స్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో శుక్రవారం రాత్రి డిన్నర్ మీట్ నిర్వహించారు. ఆద్యంతం ఆహ్లాదంగా సాగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై క్రీడాకారుల నుంచి సలహాలను స్వీకరించారు. క్రీడాకారుల కుటుంబ నేపథ్యం, ప్రారంభంలో వారు ఎదుర్కొన్న సవాళ్లు,వాకబుచేశారు. పలువురు క్రీడాకారులు మాట్లాడుతూ... గతంలో ఆంధ్రప్రదేశ్ లో మంచి కోచ్ లు ఉండేవారని, 2019లో ప్రభుత్వం మారాక వారందరినీ తొలగించారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అప్పట్లో గుంటూరులో చంద్రబాబుగారు విదేశీ కోచ్ లతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కూడా ఏర్పాటుచేశారని


2వ పేజీలో...


## హిందువులారా జాగోరే సర్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ 03:** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందిఇదే జరిగితే తెలంగాణలో హిందువుల మైనారిటీలయ్యే ప్రమాదంఅధికారులకు ప్రభుత్వం సహకరించడం లేదు,మజ్లిస్ తో కుమ్మక్కై కాంగ్రెస్ హిందువుల ఓట్లనుతొలగించే కుట్ర జరుగుతోంది.కష్టపడి పనిచేసి క్షేత్రస్థాయి నుండి ఎదిగే లీడర్ ను సమాజం గౌరవిస్తుంది20 ఏళ్ల రేవంత్ రాజకీయ జీవితానికి శుభాకాంక్షలు.6 గ్యారంటీలను అమలు చేయాలని కోరుతున్నా.అప్పులు, అవినీతి, అక్రమాలు తప్ప చేసిందేమీ లేదుకేంద్ర నిధులతోనే తెలంగాణలో అభివృద్ధికాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు చేసింది శూన్యం.రెండు పార్టీలు కలిసి రూ.10 లక్షల అప్పు చేసి జనంపై

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్

## టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త రామ కళ్యాణి



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 04:** 2026 – 2027 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గ్రూపులలో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ / టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త రామ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బాలుర (బెల్లంపల్లి, సిఓఈ జైపూర్, మంచిర్యాల, కాసిపేట)/ బాలికల (లక్షెట్టిపేట, చెన్నూర్, మందమర్రి, బెల్లంపల్లి) జూనియర్ కళాశాలల యందు ఇంటర్మిడియట్ మొదటి సంవత్సరం గ్రూపులలో అతి కొద్ది ఖాళీలను, బాలికలచే భర్తీ చేయుటకు గాను, బాలికలకు లక్షెట్టిపేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, బాలురకు జైపూర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఈ నెల 6వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన బాలికలు ఈ నెల 6వ తేదీ ఉదయం 9 గంటలకు లక్షెట్టిపేటలో, బాలురు జైపూర్ లో తమ అర్హతలను తెలియజేసే ఒరిజినల్ సర్టిఫికెట్లు, నకలు ప్రతులతో హాజరు కావలసి ఉంటుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దరఖాస్తుల రిజిస్ట్రేషన్, మధ్యాహ్నం 1 గంట తర్వాత మెరిట్ జాబితా ప్రకటన, 2 గంటల తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి, సీట్లు కేటాయించిన జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు రాష్ట్రంలో మార్చి, 2026 నిర్వహించిన పరీక్షలలో ఒకే ప్రయత్నంలో ఎస్.ఎస్.సి./ సి.బి.ఎస్.ఈ./ ఐ.సి.ఎస్.ఈ. ఉత్తీర్ణులై ఉండాలని, 10వ తరగతిలో వచ్చిన మార్కుల ప్రాతిపదికన మెరిట్ లో, కుల ప్రాతిపదికన, అడ్మిషన్లు కల్పించడం జరుగుతుందని, అభ్యర్థులు మంచిర్యాల / ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలని, 10వ తరగతిలో తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియం కళాశాలలలో దరఖాస్తు చేసుకోవచ్చుని, ఒరిజినల్ ఎస్.ఎస్.సి. మార్కుల మెమో ప్రతిని కౌన్సెలింగ్ సమయంలో సమర్పించాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో 2 లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతంలో 1 లక్ష 50 వేల రూపాయల లోపు ఉండాలని, ఇందుకు సంబంధించిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని జనవరి 1, 2026 న / అంతకుముందు తేదీలో తహశీల్దార్ చే జారీ చేయబడి ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయస్సు ఆగస్టు 31, 2026 నాటికి 17 సంవత్సరాలు మించకూడదని, ఎస్.సి. అభ్యర్థులకు ఒక సంవత్సరం సడలింపు ఉంటుందని, అభ్యర్థులు కేటాయించిన సంస్థలో అడ్మిషన్ పొందే సమయంలో, విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు, సంబంధిత తహశీల్దార్ జారీ చేసిన ఒరిజినల్ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను సమర్పించాలని, 2026-27 తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల అర్హత పరీక్ష రాసినటువంటి బాల బాలికలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇదివరకు జోనల్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారు, వివిధ కళాశాలలో దరఖాస్తు సమర్పించిన వారు కూడా స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని, అడ్మిషన్ పొందిన వారు మరుసటి రోజు కళాశాలలో చేరవలసి ఉంటుందని తెలిపారు. ఈ నెల 10వ తేదీ నాటికి ఒరిజినల్ సర్టిఫికెట్లు సమర్పించని యెడల అడ్మిషన్ రద్దు చేయబడుతుందని తెలిపారు.

# నీటి శుద్ధి కేంద్రాల నిర్వహణ నిరంతరం పర్యవేక్షించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 04:** ఎల్లంపల్లి పరిధిలోని నీటి శుద్ధి కేంద్రాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం ఎల్లంపల్లి సెగ్మెంట్ గుడిపేట నీటి శుద్ధి కేంద్రాన్ని ఈఈ (గ్రిడ్ ఎంబీ) కె. మధుసూదన్, హాజీపూర్ తహసీల్దార్ పుష్పలత, డీఈఈ, ఏఈఈలు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన త్రాగునీటిని నిరంతరాయంగా అందించేందుకు నీటి శుద్ధి కేంద్రాల నిర్వహణను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఫిల్ట్రేషన్, క్లోరినేషన్, నీటి నాణ్యత పరీక్షలు, పంపింగ్ వ్యవస్థ, నిల్వ సామర్థ్యం, విద్యుత్ సరఫరా, నిర్వహణపై అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్లాంట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, యంత్రాల నిర్వహణ, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, నీటి నాణ్యత పరీక్షల నిర్వహణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన త్రాగునీరు అందేలా అన్ని ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వివిధ ఏజెన్సీల ద్వారా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నియామక విధానం, విధుల నిర్వహణ, హాజరు, వేతనాల చెల్లింపు, తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్లాంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# వానకాలం వ్యవసాయ సాగుకు సన్నద్ధం కావాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 04:** రాష్ట్రంలో వానాకాలం వ్యవసాయ సాగుకు అధికార యంత్రంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, ప్రజారోగ్యం, పంటల వైవిధ్యీకరణ, రైతు రిజిస్ట్రీ, త్రాగునీరు, ఇరిగేషన్, విద్య, వాతావరణ మార్పులు, ఉద్యానవనం, సూక్ష్మ సాగునీరు, ఆయిల్ పామ్ విస్తరణ, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో వానాకాలం-2026 సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు రైతులను సమన్వయం చేసుకుంటూ సన్నద్ధం కావాలని తెలిపారు. రాష్ట్రంలో 138.49 లక్షల ఎకరాలలో సాగు లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, రైతులకు అవసరమైన మేరకు 99.13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే 510.93 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకుని 68 మందిని అరెస్టు చేసి, 34 క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జూలై నెలకు అవసరమైన ఎరువులను ముందస్తుగా నిల్వ ఉంచాలని, యూరియా అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయాలు, నిల్వలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, నానో యూరియా వినియోగాన్ని కూడా విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. రైతు రిజిస్ట్రీ కార్యక్రమంలో రాష్ట్రం దేశంలో ముందంజలో ఉందని, అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తయ్యేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యతనిస్తూ వరితో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఉద్యాన పంటల అభివృద్ధి, సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టుల అమలులో జిల్లాల వారీగా పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలోని 33 జిల్లాలలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, జిల్లా, డివిజన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. సున్నిత ప్రాంతాలలో జ్వరాలపై ప్రత్యేక నిఘా చేపట్టి, ప్రతిరోజూ నివేదికలు పంపాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమం నిర్వహిస్తూ దోమల నివారణ చర్యలు, లార్వా నిర్మూలన, ఫాగింగ్, నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో శుభ్రత కార్యక్రమాలను ముమ్మరం చేయాలని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు, పాఠశాలలు, వసతి గృహాలు, నిర్మాణ ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు చేపట్టాలని, గత ఏడాదితో పోలిస్తే డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా కేసులు గణనీయంగా తగ్గినప్పటికీ, టైఫాయిడ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిరంతరం పర్యవేక్షించాలని, ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రులలో మందులు, పరీక్షా కిట్లు, రక్త నిల్వలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర చికిత్స సౌకర్యాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్య, ఐసీడీఎస్, గిరిజన సంక్షేమ, రెవెన్యూ శాఖలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, త్రాగునీటి నాణ్యత, పాఠశాలలు, వసతి గృహాల పరిశుభ్రత, ప్రజలలో అవగాహన కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని, ఆహార తయారీ నుంచి పంపిణీ వరకు పరిశుభ్రత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థుల హాజరుకు అనుగుణంగా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఆధారంగా ఆహార అవసరాలను అంచనా వేసి వ్యర్థాలను నివారించాలని తెలిపారు. ఆహార నాణ్యత, పంపిణీ, పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌ను సమర్థంగా వినియోగించాలని, జిల్లా కలెక్టర్లు పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ వానాకాలంలో రైతులకు, విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వానకాలం వ్యవసాయ సాగుకు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతోపాటు ప్రత్యామ్నాయ పంటల సాగులో అవసరమైన మెలకువలు అందించడం జరుగుతుందని, రైతు నమోదు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, మిషన్ భగీరథ ఈ.ఈ., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీఓఏ భవనానికి స్థలం కేటాయించాలి

## తహశీల్దార్‌కు వినతి



**జననినాదం,తిర్యాణి 04:** తిర్యాణి మండల కేంద్రంలో వీఓఏ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ మహిళా సంఘాల ప్రతినిధులు శనివారం తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ రాజేశ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులు, సమాఖ్య సీసీలు తహశీల్దార్‌ను కలిసి వీఓఏలకు సొంత భవనం లేకపోవడంతో సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, సమాఖ్య కార్యకలాపాల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శిథిలావస్థకు చేరిన పాత ఐఎస్ఐ, ఏఎన్ఎం భవనాల స్థలాలను వీఓఏ భవన నిర్మాణానికి కేటాయించాలని, మహిళా సంఘాల బలోపేతానికి సొంత కార్యాలయం అవసరమని తెలిపారు. సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ శ్రీనివాస్ సంబంధిత స్థలాల వివరాలను పరిశీలించి నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

# వర్షాకాలంలో అప్రమత్తత అవసరం

## ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందోర్ మహేందర్



**జననినాదం,సిరికొండ 04:** వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల పరిసరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందోర్ మహేందర్ అన్నారు. శనివారం ఆయన రిమ్మలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారి నుంచి రక్షణ పొందాలంటే పరిశుభ్రమైన వాతావరణం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల వంటశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను, వంటశాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# కలెక్టరేట్ లో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**తుగ్గలి ,04:** కర్నూల్ లోని కలెక్టర్ కార్యాలయం లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున కలెక్టర్ సమావేశ భవనం నందు జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి లు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన మన్యం పోరాట వీరుడు అల్లూరు సీతారామరాజు అని,స్వాతంత్ర పోరాటంలో ఆయన పాత్ర చాలా కీలకమైనదని వారు తెలియజేశారు. అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ సూపరిండెంట్ సురేష్,గిరిజన నాయకులు లంబాడి హక్కుల పోరాట సమితి స్టేట్ లీడర్ కైలాష్ నాయక్,జిల్లా అధ్యక్షులు యోగేష్ నాయక్,ఎస్టిఎఫ్ జిల్లా ప్రెసిడెంట్ కుశల్,ఎస్టిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మోటా సురేష్, టీఎస్ఎఫ్ స్టేట్ లీడర్ చంద్రప్ప, రామరాజు జనార్దన్ తదితర సభ్యులు పాల్గొని మన్యం వీరుడు స్వతంత్ర పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను వారు కొనియాడారు. అదేవిధంగా గిరిజన హక్కుల సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలియజేశారు.

# చినుకు పడితే రోడ్డంతా చెరువే..!

**గుంతలతో ప్రమాదకరంగా మారిన రహదారి**
**ప్రయాణికులకు తప్పని తిప్పలు**
**మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థుల డిమాండ్**



**జననినాదం,సిరికొండ 04:** చిన్నపాటి వర్షం కురిసినా రాజుల్‌గూడ నుంచి నారాయణపూర్ గ్రామం వరకు రహదారి చెరువును తలపిస్తోంది. అడుగడుగునా గుంతలు, వాటిలో నిలిచిపోయిన వర్షపు నీటితో వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. రహదారిపై ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ రోడ్డు ఉందో గుర్తించలేని దుస్థితి ఏర్పడింది. వర్షం కురిసిన ప్రతిసారీ ఈ మార్గంలో ప్రయాణం దుర్భరంగా మారుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు. నిత్యం ఈ రహదారిపై రాకపోకలు సాగించే విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి మరమ్మతుల కోసం పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్థులు వాపోయారు. మరిన్ని ప్రమాదాలు జరిగేలోపు గుంతలను పూడ్చి రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిపై ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక చొరవ తీసుకుని శాశ్వత పరిష్కారం చూపించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# రైతు భరోసా జమపై సీఎంకు పాలాభిషేకం

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
## కాంగ్రెస్ నాయకులు

**జననినాదం, సిరికొండ 04:** రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్న సందర్భంగా సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంచం లక్ష్మన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భగనురే మాధవ్ పటేల్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. రైతు భరోసా పథకం ద్వారా వ్యవసాయానికి అండగా నిలుస్తూ రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రైతు కుటుంబాలకు అన్ని విధాలా భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో



జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఇమామ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి, ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తోకల రాజు, మాజీ జడ్పీటీసీ కుంరం చంద్రకళ రఘురామ్, సొంపల్లి సర్పంచ్ లక్ష్మీకాంత్, కుంటగూడ సర్పంచ్ మీరాబాయి యాదవరావు, ఏఎంసీ డైరెక్టర్ ప్రకాష్, మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, కస్బె రామారావు, సందీప్, గజానంద్, సంజీవ్, రషీద్, బషీర్, కిసాన్ పటేల్, ఎల్లయ్య, నర్సయ్య, తిరుపతి, పూసం సత్తి, మల్లేష్, నారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రమాదేవి సేవలు గిరిజన సంక్షేమ శాఖకు ఆదర్శం

## తోటి సంఘం నాయకులు చాహకటి దస్రు

**జననినాదం,ఆసిఫాబాద్ 04:** కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహించి, జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది పదవీ విరమణ చేసిన ఆర్. రమాదేవి సేవలు గిరిజన సంక్షేమ శాఖకు ఆదర్శప్రాయమని జిల్లా తోటి సంఘం నాయకులు చాహకటి దస్రు అన్నారు. ముందుగా తోటి సంఘం ఆధ్వర్యంలో రమాదేవికి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో రమాదేవి పనిచేశారని, గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. అధికారిగా అందరికీ అందుబాటులో ఉంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులతో సమన్వయం పాటించారని తెలిపారు. జాయింట్ డైరెక్టర్‌గా



పదోన్నతి పొంది పదవీ విరమణ చేయడం గర్వకారణమని పేర్కొంటూ, ఆమె భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తోటి సంఘం నాయకులు ఆత్రం సంతోష్, చాహకటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు "దొడ్డి కొమురయ్య

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 04:** నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య వర్ధంతి ఉత్సవాలకు వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు.



సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం యువతకు మార్గదర్శకమని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం విరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భయం వీడండి... ఫిర్యాదు చేయండి...

## మహిళల భద్రతకు అండగా రామగుండం షీ టీమ్స్ : పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

**జననినాదం,రామగుండం04:** ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, మహిళలు,బాలికల భద్రతకు భరోసాగా రామగుండం షీ టీమ్స్ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలు,బాలికల భద్రత కోసం షీ టీమ్స్ నిరంతరం సేవలందిస్తున్నాయని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు శాఖపై, షీ టీమ్స్‌పై విశ్వాసం, భరోసాతో మహిళలు, బాలికలు తమపై జరుగుతున్న వేధింపుల గురించి ధైర్యంగా ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్‌లో ఒక షీ టీమ్, మంచిర్యాల జోన్‌లో రెండు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలు, బాలికలు, చిన్నారులను ఎవరైనా వేధించినా వెంటనే షీ టీమ్స్‌కు సమాచారం అందించాలని సూచించారు. షీ టీమ్ వాట్సాప్ నంబర్: 6303923700పెద్దపల్లి జోన్ షీ టీమ్:



8712659386మంచిర్యాల జోన్ షీ టీమ్: 8712659385అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100కు కూడా కాల్ చేయవచ్చని తెలిపారు. మహిళలు, బాలికలు సురక్షిత ప్రయాణం కోసం టీ-సేఫ్ (౧-ాంఈఇ ? ట్రావెల్ సేఫ్) యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

# నూతన ఎంపీడీవో, ఎమ్మార్వో లను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

పోరుమామిళ్ల (బి. కోడూరు )

బి. కోడూరు మండలం నూతన ఎంపీడీవో గా వచ్చినరామకృష్ణ శర్మ ని కలిసి శాలువాతో సత్కరించి మండలంలో నీ గ్రామాలలో వీధిలైట్లు, త్రాగునీరు, రోడ్లు వంటి సమస్యల పైన మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరడమైనది. అదేవిధంగా బి. కోడూరు మండల ఎమ్మార్వో రవణమ్మ ని కలసి ఎస్ఐఆర్ గురించి మాట్లాడుతూ బి ఎల్ వో లకు సహాయ సహకారాలు అందించడానికి బిజెపి బి ఎల్ ఎ-2 లు ఎప్పటికీ ముందు ఉంటాము అని తెలియజేయడం జరిగినది. బద్వేల్ బిజెపి బి ఎల్ ఎ-1 బిజివేముల భాస్కర్ రెడ్డి గారు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బిఎల్ఎ-2 లు ప్రతి ఒక్కరూ బూతులలో బిఎల్ఓ లకు వారి వెంట ఉంటూ సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని చెప్పి కోరడమైనది. ఈ కార్యక్రమంలో బి.కోడూరు మండలం



అధ్యక్షుడు పోలుబోయిన రవిచంద్ర, కడప జిల్లా ఓబీసీ కార్యదర్శి మున్నెల్లి చిన్నగురయ్య, కడప జిల్లా కిసాన్ మోర్చా ఉప అధ్యక్షులు గాజులపల్లి శివా రెడ్డి తదితర నాయకులు పాల్గొనడం జరిగినది.

# పదవీ విరమణ చేసినా.. సేవలు చిరస్మరణీయం

## గిరిజన విద్యాభివృద్ధికి రమాదేవి విశేష కృషి
## టీఎస్‌టిడబ్ల్యూటీయూ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్





**జననినాదం,ఆసిఫాబాద్ 04:** గిరిజన సంక్షేమ శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా సేవలందించి జాయింట్ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందిన ఆర్. రమాదేవి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం (టీఎస్‌టిడబ్ల్యూటీయూ) జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్‌లో నిర్వహించిన సన్మాన సభలో ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమాదేవి తన ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేస్తూ గిరిజన విద్యాభివృద్ధికి విశేష సేవలందించారని కొనియాడారు. విద్యార్థుల సంక్షేమం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఆమె చూపిన చొరవ ప్రశంసనీయమన్నారు. ముఖ్యంగా కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివాసీల అభివృద్ధికి, గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రమాణాల పెంపునకు విశేష కృషి చేశారని తెలిపారు. అందరితో ఆప్యాయంగా మెలుగుతూ మానవతా దృక్పథంతో సేవలందించిన అధికారిగా ఆమె గుర్తింపు పొందారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో కొనసాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవా లక్ష్మి, అదనపు జిల్లా కలెక్టర్ డేవిడ్, ఏపీవీటీజీ ఏపీఓ ఆత్రం భాస్కర్, డిప్యూటీ డీఈఓ గోడం చందన్, జీసీడీఓ కొట్నాక్ శకుంతుల, ఏటీడీఓలు చిరంజీవి, శ్రీనివాస్, భాస్కర్, జిల్లా క్రీడల అధికారి మాడావి సేకు, టీఎస్‌టిడబ్ల్యూటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నైతం కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గోపాల్, ఉపాధ్యాయులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతికి సహకార వ్యవస్థ కీలకం

## పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్

**జననినాదం,తిర్యాణి04:** రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తిర్యాణి పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ అన్నారు. సహకార సంఘాల వారోత్సవాల సందర్భంగా శనివారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయం వద్ద సహకార జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార వ్యవస్థ బలమైన పునాదిగా నిలుస్తోందన్నారు. కేవలం సేవలకే పరిమితం కాకుండా, పర్యావరణ పరిరక్షణ బాధ్యతను కూడా సహకార సంఘాలు స్వీకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పచ్చని వాతావరణాన్ని



అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్, సర్పంచ్ టేకం భీమ్, ఉపసర్పంచ్ సరిత, సహకార సంఘం సిబ్బంది, డైరెక్టర్లు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 04:** ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అంతకుముందు నస్పూర్ మండల కేంద్రంలో గల ఈ.వి.ఎం. గోదాము వద్ద భద్రత చర్యలను



పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వి.వి. పాట్ల భద్రతకు పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని, సి.సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా టూరిజం అధికారిని కే.విజయలక్ష్మి

**నంద్యాల, 04:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడవాలని జిల్లా టూరిజం అధికారిని కె.విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు శ్రీ అల్లూరి సీతారామరాజు129 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా టూరిజం అధికారిని విజయలక్ష్మి మాట్లాడుతూ...అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర మహా సంగ్రామంలో మహోజ్వల శక్తిగా వెలుగొందారని, అల్లూరి సీతారామరాజు విజయనగరం సమీపంలోని పాండ్రంగిలో జన్మించారని, ఆరవ తరగతి చదువుతున్న వయసులోనే తండ్రిని కోల్పోవడం ఆయన జీవితంలో పెనుమార్పులే తీసుకువచ్చిందన్నారు. కొండలు, అడవులలో తిరుగుతూ, గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవారని, జ్యోతిష్యం, వాస్తు శాస్త్రం, హఠ యోగం, కవిత్వం నేర్చుకున్నారని, వీటితో పాటు సంస్కృతం, ఆయుర్వేదం కూడా నేర్చుకున్నారన్నారు. ఆ రోజుల్లో ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు తెల్లదొరల చేతిలో అనేక దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యేవారని, శ్రమదోపిడి, ఆస్తుల దోపిడి, స్త్రీల మానహరణం



సర్వసాధారణంగా జరుగుతూ మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేవన్నారు. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాడిన మహా వ్యక్తి అల్లూరి సీతారామరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్ లో జన్మించడం అందులో మన తెలుగువాడిగా పుట్టడం మనం గర్వించదగ్గ విషయమన్నారు. గిరిజన ప్రజల అభ్యున్నతికి పాటుపడిన అల్లూరి సీతారామరాజు 27 ఏళ్ళ వయసులోనే అమరవీరుడయ్యాడని తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం తెల్లవారితో పోరాడిన మహావీరుడు అల్లూరి సీతారామరాజును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుబాకర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల వ్యవధిలోనే సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే

## కోలారి వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభింపచేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గ్రామస్తుల వినతి - ఎమ్మెల్యే స్పందన
## తీరనున్న ప్రయాణికుల కష్టాలు

బజార్ హత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామం సమీపంలో వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు వర్షాలతో బురదమయంగా మారి ప్రయాణికులు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని శుక్రవారం గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి చరవాణిలో సమస్య తెలియజేయడంతో స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అప్రోచ్ రోడ్డు పనులను శనివారం ప్రారంభింపచేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. సమస్య ఉంది అని తెలియజేసిన 24 గంటల వ్యవధిలోనే సమస్యకు పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కొల్హారి అప్రోచ్ రోడ్డు నిర్మాణంతో ఇచ్చొడ నుంచి సోనాల మహారాష్ట్ర వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు తొలుగుతాయని, గ్రామస్తులు సహకరించాలని అన్నారు.



Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460